

2023
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు
హృదయపూర్వక
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
బలగ సాయి క్రిష్ణ
రాష్ట్ర సెక్రటరీ జనరల్
ఆం॥ప్ర॥రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం
307, INTUC
ప్రధాన కార్యదర్శి :
కొప్పుల వెలమ సేవా సంఘం, బొబ్బిలి
సెల్ : 9440424086


నూతన సంవత్సర శుభాకాంక్షలు
2023
గౌ॥శ్రీ SVCH అప్పలనాయుడు గారికి
అధికారులకు, గౌరవ ప్రజాప్రతినిధులకు,
కార్మికులకు, మా శ్రేయోభిలాషులకు
నూతన సంవత్స శుభాకాంక్షలు
గౌ॥శ్రీ SVCH అప్పలనాయుడు గారు
MLA, బొబ్బిలి
Management
& Staff
BERRY
ALLOYS LTD
PLOT NO.368, GROWTH CENTER,BOBBILI


నూతన సంవత్సర శుభాకాంక్షలు
2023
State Vice President
AP. Rtd Employees, బొబ్బిలి


నూతన సంవత్సర శుభాకాంక్షలు
HAPPY NEW YEAR
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
చింతల రామారావు


నూతన సంవత్సర శుభాకాంక్షలు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజాప్రతినిధులకు,
ఉపాధ్యాయులకు హృదయపూర్వక
2023
స్కూల్ అసిస్టెంట్,
ZPHS, పిరిడి
మాజీ సర్పంచ్,
చింతాడ
డిప్యూటీ మేనేజర్,
సి.పి.మల్టీ నేషనల్ కంపెనీ


నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
2023
మరియు రామభద్రపురం మండల ప్రజలకు, రైతులకు, శ్రేయోభిలాషులకు
ZPTC,
రామభద్రపురం
మండల పరిషత్ అధ్యక్షులు
రామభద్రపురం
YSRCP మహిళా
నాయకురాలు, కొట్టక్కి
YSRCP నాయకులు,
కొట్టక్కి


నూతన సంవత్సర శుభాకాంక్షలు
2023
మా ప్రియతమ నాయకులు
శ్రీ శంబంగి వేణు గార్కి మరియు మిత్రులకు,
శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర
మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
కిలపర్తి మురళి
సర్పంచ్, కొత్తరేగ,
రామభద్రపురం మండలం


నూతన సంవత్సర
శుభాకాంక్షలు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు,
ఉపాధ్యాయులకు, సిబ్బందికి
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
2023
కరస్పాండెంట్, అభ్యుదయ
ప్రిన్సిపాల్


నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
బొబ్బిలి నియోజకవర్గ
రైతు సోదరులకు
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
వైఎస్సార్‌సీపీ సీనియర్
నాయకులకు, కార్యకర్తలకు
శాసనసభ్యులు, బొబ్బిలి
2023
చైర్మన్: వ్యవసాయ మార్కెట్ కమిటీ
బొబ్బిలి


నూతన సంవత్సర శుభాకాంక్షలు
SAI NAGAR
LP No. 9/2022/1177/DTCP/DPMS
BOBBILI URBAN DEVELOPMENT AUTHORITY (BUDA) APPROVED LAYOUT
కస్టమర్ దేవుళ్ళకి శుభవార్త
కోమటిపల్లి గ్రామం, తాండ్రపాపారాయ
ఇంజినీరింగ్ కాలేజ్ ప్రక్కన
14 య॥లు స్థలం బుడా ఎప్రోవల్ లే అవుట్
ఎదిగే సంపదకి నిదర్శనం మన
సాయినగర్ బుడా ఎప్రోవల్ లేవుట్.
మన సాయినగర్‌లో ఇంటి స్థలం కొనుక్కొందాం
పిల్లల భవిష్యత్‌కి మంచిబాట వేసుకుందాం
మన సాయినగర్ బుడా లే అవుట్‌లో స్థలం
కొనుకుందాం
స్వంత ఇల్లు కల నిజం చేసుకుందాం
SVG INFRA - S.V.R.MURTHY
Cell: 9030002089, 8520814289


2023 నూతన సంవత్సర మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు
పక్కిగ్రామం
మరియు మిత్రులకు, శ్రేయోభిలాషులకు
B.శేఖర్, బొబ్బిలి


నూతన సంవత్సర శుభాకాంక్షలు
2023
బొబ్బిలి నియోజకవర్గ
వైఎస్సార్‌సీపి కార్యకర్తలకు,
ప్రజలకు నూతన
సంవత్సర శుభాకాంక్షలు
శాసనసభ్యులు, బొబ్బిలి
AMC డైరెక్టర్, కారాడ
మాజీ సర్పంచ్, కారాడ
MPTC, కారాడ
YSRCP నాయకులు, కారాడ


నూతన సంవత్సర
శుభాకాంక్షలు
2023
HAPPY NEW YEAR
బొబ్బిలి పురపాలక సంఘ
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు
హృదయపూర్వక
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
చెలికాని మురళీకృష్ణ
వైస్. చైర్మన్,
బొబ్బిలి పురపాలక సంఘం


త్రినేత్ర స్కాన్స్ & శ్రీ సాయిరాం డయాగ్నోస్టిక్ సెంటర్
రాజా ఆర్.ఎస్.ఆర్.కె.రంగారావు కాలేజ రోడ్, సాయిబాబా గుడి ఎదురుగా, బొబ్బిలి
ఫోన్ : 08944-294564, 08944-796223
మా వద్ద విచ్చేయు డాక్టర్స్
న్యూరో ఫిజిషియన్
ప్రతి ఆదివారం మ॥ 2-4 వరకు
కిడ్నీ వ్యాధుల నిపుణులు
ప్రతి శనివారం మ॥3-8 వరకు
ENT స్పెషలిస్ట్
ప్రతి బుధవారం మ॥ 2-5 వరకు
గుండె వ్యాధి నిపుణులు
ప్రతి శనివారం ఉ॥ 10-సా॥4 వరకు
చర్మవ్యాధుల నిపుణులు
చర్మవ్యాధుల నిపుణులు
న్యూరో సైకియాట్రీ
HOME SAMPLE COLLECTIONS AVAILABLE
SPECIAL HEALTH PACKEGES AVALABLE


2023
HAPPY NEW YEAR
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
2022 సంవత్సరమునకు వీడ్కోలు పలుకుతూ...
2023 నూతన సంవత్సరమునకు స్వాగతం
పలుకుతూ... ప్రజలిచ్చిన పదవిని నియోజకవర్గ
అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ...
మీ అందరి ఆదరాభిమానాలతో మరెన్నో
అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి....
"ప్రజాసేవకునిగా" గుర్తింపు పొందుతానని
మనస్ఫూర్తిగా తెలుపుతూ... బొబ్బిలి నియోజకవర్గ
శాసనసభ్యులుగా విజయం చేకూర్చిన నా ప్రజలకు,
కార్యకర్తలకు, అభిమానులకు, మిత్రులకు,
హృదయపూర్వక నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
గౌ॥శ్రీ శంబంగి వెంకటచిన
అప్పలనాయుడు గారు
శాసనసభ్యులు, బొబ్బిలి
శంబంగి శ్రీకాంత్
వైఎస్సార్‌సీపి యువనాయకులు, బొబ్బిలి
శంబంగి వేణుగోపాలనాయుడు - లక్ష్మి దంపతులు
స్పెషల్‌క్లాస్ కాంట్రాక్టర్
బొబ్బిలి మండల వైఎస్సార్
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
పక్కిగ్రామం
MPP, బొబ్బిలి

గడప గడపకు.. ముమ్మాటికీ ప్రభుత్వ కార్యక్రమమే..

● ఎమ్మెల్యే శంబంగి



బొబ్బిలి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముమ్మాటీకీ ప్రభుత్వ కార్యక్రమమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌వీ మురళీ కృష్ణారావు అధ్యక్షతన మున్సిపల్ సాధారణ, అత్యవసర సమావేశాలు శనివారం నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శంబంగి కౌన్సిలర్లు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో అజెండా అంశాలను చదువుతుండగా ప్రతిపక్ష సభ్యులు రాంబార్కి శరత్, తదితరులు అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే బదులిస్తూ కౌన్సిల్ ప్రతిపాదించిన పనులను కాంట్రాక్టర్లు చేయకపోతే వారికి నిర్ణీత సమయంలో నోటీసులు ఇచ్చి బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూనే, ప్రజలు, ప్రతిపక్ష పార్టీల నాయకులు తెలియజేసిన సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామని చెప్పారు. అనంతరం కౌన్సిల్ ప్రతిపాదించిన 13 అంశాలను ఆమోదించారు. కమిషనర్ ఎస్. శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

బొబ్బిలి: నూతన సంవత్సరంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆకాంక్షించారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌వీ మురళీకృష్ణారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు, థాట్రాసు రామకృష్ణ, దమ్మ అప్పచ్చి , న్యాయవాది రుంకాన ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే శంబంగికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు, కార్యకర్తలు

వినూత్నరీతిలో మొక్కల పంపిణీ


వెలుగు కార్యాలయంలో సరఫరాకు సిద్ధంగా ఉన్న మొక్కలు

బొబ్బిలి రూరల్:

నూతన సంవత్సర శుభాకాంక్షలు వినూత్నంగా తెలియజేయడానికి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మహిళలు నిర్వహిస్తున్న నర్సరీల నుంచి మొక్కలను ప్రతి వెలుగు కార్యాలయానికి 50 చొప్పున అందించారు. వీటిని అధికారులకు వెలుగు సిబ్బంది నిర్ణీత ధరకు శనివారం అందజేశారు.





సచివాలయాలు, ఆర్‌బీకేల తనిఖీ


చింతాడ సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ప్రత్యేకాధికారి శ్యామ్‌కుమార్

బొబ్బిలి రూరల్: మండలంలోని చింతాడ, కలువరాయి గ్రామాల్లోని సచివాలయాలు, ఆర్‌బీకేలను మండల ప్రత్యేకాధికారి శ్యామ్‌కుమార్, ఎంపీడీఓ అల్లు భాస్కరరావు శనివారం తనిఖీ చేశారు. ఆర్‌బీకేల ద్వారా జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. అనంతరం సచివాలయాల్లో సిబ్బంది హాజరు, రికార్డులు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.

అభివృద్ధి పనుల జోరు పెంచండి

మెంటాడ:

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన నిధులతో ఆయా గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల జోరు పెంచాలని ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అధికారులు, సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో ఎనిమిది సచివాలయాల పరిధిలో గడప గడపకు.. కార్యక్రమం నిర్వహించగా, అందుకు సంబంధించి నిధులు మంజూరయ్యాయన్నారు.















క్లుప్తంగా

ప్రజలకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు



రేగిడి: రాజాం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కంబాల జోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో పండగ బాగా చేసుకోవాలని, ఎక్కడి నుంచైనా ఇంటికి సురక్షితంగా చేరుకోవాలని కోరారు.

రేషన్ డిపోల తనిఖీ



బాడంగిలో రేషన్ డిపోను తనిఖీ చేస్తున్న ప్రత్యేకాధికారి శాంతకుమారి

బాడంగి: మండల కేంద్రంలోని రేషన్‌డిపోలను మండల ప్రత్యేకాధికారి శాంతకుమారి శనివారం పరిశీలించారు. సీఎస్‌డీటీ భాస్కరరావుతో కలిసి బాడంగి బీసీ, ఎస్సీ కాలనీల్లోని డిపోలను పరిశీలించి స్టాకు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఉచిత సరుకుల విక్రయాలపై ఆరా తీశారు. తనిఖీలలో ఎంపీడీఓ అక్కారావు, డీలర్లు సింహాచలం, కురమమ్మ ఉన్నారు.

ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల పంపిణీ



టీచర్లకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ, హెచ్‌ఎం

బాడంగి: జిల్లా కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయులకు శనివారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎంఈఓ కృష్ణమూర్తి, హెచ్‌ఎం త్రినాథరావు మాట్లాడుతూ, 14 మంది సబ్జెక్ట్ టీచర్లకు ట్యాబ్‌లు అందజేసినట్లు చెప్పారు. ఇకపై విద్యార్థులకు డిజిటల్ విద్య సక్రమంగా అందుతుందని తెలిపారు.

కల్యాణ వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో కల్యాణ వేంకటేశ్వరుడు

బొబ్బిలి రూరల్: మండలంలోని గొర్లెసీతారాంపురం కల్యాణ వేంకటేశ్వరునికి ధనుర్మాసం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త డాక్టర్ గాడిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయగా, అర్చకుడు భద్రం శ్రీకాంత్ పూజలు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

వెంకన్నకు నవనీత సేవ



నవనీత సేవలో స్వామివారు

మెంటాడ: ధనుర్మాసోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి 100 కిలోల వెన్నతో నవనీత సేవ నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు పీసీపాటి శ్రీనివాసాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

సచివాలయ కన్వీనర్ల ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ

- ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు 1

రామభద్రపురం: ఇటీవల కొత్తగా నియమించిన సచివాలయ కన్వనర్ల ఆధ్వర్యంలో వలంటర్లు పెన్షన్లు పంపిణీ చేయాలని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రమామణితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మండలంలో కొత్తగా ఎన్ని పెన్షన్లు మంజూరయ్యాయి..? పెంచిన పెన్షన్‌తో కలిపి మొత్తం నిధులు ఎంత?.. తదితర అంశాలపై ఆరా తీశారు. కొత్తగా 165 మందికి పెన్షన్లు మంజూరు కాగా, మొత్తం 7803 మంది పెన్షన్‌దారులకు రూ. 2.9 కోట్లు పంపిణీ చేయనున్నామని ఎంపీడీఓ తెలిపారు.

రాష్ట్రంలో ప్రజారంజక పాలన

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కంబాల జోగులు



రేగిడి: ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

రేగిడి: వైఎస్సార్ సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలో ప్రజారంజక పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్నకోడిశ గ్రామంలో శనివారం పర్యటించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన మూడున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఏవైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు పాటుపడుతున్న సీఎం జగనన్నకు రాష్ట్ర ప్రజానీకం ఎప్పుడూ అండగా ఉంటుందని, ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు జనం ఉవ్విళ్లూరుతున్నారన్నారు. ప్రభుత్వంపై రోజురోజుకూ ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయని, అయితే వాటిని ప్రజలు నమ్మడం లేదన్నారు. ఇదే ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లోనూ ఆశీర్వదించి, మళ్లీ అధికారంలోకి వచ్చేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డి.అప్పలనరసమ్మ, వైస్ ఎంపీపీ టి. అచ్చెన్నాయుడు, మండల పార్టీ కన్వీనర్ వి.జగన్‌మోహనరావు, రేగిడి పీఏసీఎస్ అధ్యక్షుడు ఎస్.పెంటన్నాయుడు, ఎంపీడీఓ జి.కాశీ విశ్వనాథరావు, తహసీల్దార్ టి.కల్యాణచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

అంచనా బడ్జెట్ వెల్లడి



బడ్జెట్ వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

రేగిడి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ దార అప్పలనరసమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలానికి సంబంధించి, 2023–24 అంచనా బడ్జెట్ వివరాలను ఎంపీడీఓ జి.కాశీవిశ్వనాథరావు వెల్లడించారు. వైస్ ఎంపీపీలు టంకాల అచ్చెన్నాయుడు, వావిలపల్లి జగన్‌మోహనరావు పర్యవేక్షణలో అంచనా బడ్జెట్, ఆదాయ ఖర్చుల వివరాలు తెలిపారు. ఎంపీడీఓ 2022–23 సవరించిన బడ్జెట్‌తో పాటు 2023–24 అంచనా బడ్జెట్ వివరాలు తెలిపారు. 2022–23 అంచనా బడ్జెట్ రూ.27.86 కోట్లు, 2023–24 ఆర్థిక సంవత్సరపు అంచనా బడ్జెట్ రూ.55.62 కోట్లుగా నిర్ధారించారు. ఈ నిధులను సాధారణ విద్య, స్త్రీ, శిశు సంక్షేమం, నీటి సరఫరా–పారిశుద్ధ్యం, షెడ్యూల్డు కులాలు, తెగల, వెనబడిన తరగతుల సంక్షేమం, గ్రామీణ ఉపాధి కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి, రోడ్డు–వంతెనల అభివృద్ధి పనుల కోసం కేటాయించామన్నారు. బడ్జెట్‌ను సభకు హాజరైన సభ్యులంతా ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ టి.కల్యాణచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తరలింపు వేగవంతం



కింతలివానిపేట రైస్‌మిల్లును పరిశీలిస్తున్న సీఎస్‌డీటీ సాయికృష్ణ

బొబ్బిలి రూరల్: రైతుభరోసా కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి కాగానే, మిల్లులకు తరలించే ప్రక్రియ వేగవంతం చేస్తున్నామని వ్యవసాయ శాఖ ఏడీఏ ఎం.శ్యామ్‌సుందర్, సీఎస్‌డీటీ ఆర్. సాయికృష్ణ తెలిపారు. మండలంలోని కింతలివానిపేట, కృష్ణాపురం, దిబ్బగుడ్డివలస, తదితర గ్రామాలలో ధాన్యం కొనుగోళ్లు పరిశీలించి, రైస్‌మిల్లులకు తరలింపు ప్రక్రియ పరిశీలించారు. ఆదివారం నుంచి కలాసీలు సమ్మెకు ఉపక్రమిస్తుండడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటివరకు బొబ్బిలి మండలంలో 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించామని అధికారులు తెలిపారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



సంతకవిటి: విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్న ఎంపీటీసీ సన్యాసినాయుడు

సంతకవిటి: మండలంలోని తాలాడ గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంపీటీసీ కనకల సన్యాసినాయుడు చేతుల మీదుగా విద్యార్థులకు శనివారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ బి.శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

రాజాం: మండలంలోని కంచరాం గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థులకు సర్పంచ్ గెడ్డాపు సుబ్బమ్మ చేతుల మీదుగా శనివారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సాయిశ్రీ, వైఎస్సార్ సీపీ నేత గెడ్డాపు అప్పలనాయుడు, ఎంపీటీసీ కడగల రాంబాబు, ఎంఈఓ పాండ్రంకి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



రాజాం: కంచరాంలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కొత్త సంవత్సరానికి వినూత్న స్వాగతం



పెనుబాకలో 2023 ఆకారంలో ఏర్పడిన విద్యార్థులు

రాజాం: నూతన సంవత్సరానికి మండలంలోని పెనుబాక గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు వినూత్న స్వాగతం పలికారు. విద్యార్థులంతా 2023 కొత్త సంవత్సర సంఖ్య ఆకారంలో ఏర్పడి ఆకట్టుకున్నారు.

పొట్టేళ్ల పందాలపై దాడులు



పోలీసులు స్వాధీనం చేసుకున్న పొట్టేళ్లు

వంగర: మండలంలోని రాజులగుమ్మడ గ్రామ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన పొట్టేళ్ల పందాలపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ముందస్తు సమాచారం మేరకు ఎస్‌ఐ బుదుమూరు లోకేశ్వరరావు ఆధ్వర్యంలో దాడులు చేసిన పోలీసులు మూడు పొట్టేళ్లు, రూ.1720 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి, ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ శనివారం తెలిపారు.

ఏపీ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



మందరాడ పాఠశాలలో యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఏపీ యూటీఎఫ్ నేతలు

సంతకవిటి: మండలంలోని మందరాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏపీ యూటీఎఫ్–2023 క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బాబూరావునాయుడు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

- మండల ప్రత్యేకాధికారి శ్యామ్‌కుమార్



తెర్లాం: గొలుగువలసలో హౌసింగ్ డే నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



బొబ్బిలి రూరల్: చింతాడలో లబ్ధిదారులకు సూచనలిస్తున్న ప్రత్యేకాధికారి శ్యామ్‌కుమార్, ఎంపీడీఓ భాస్కరరావు

బొబ్బిలి రూరల్: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి, మార్కెటింగ్ శాఖ ఎ.డి శ్యామ్‌కుమార్ సూచించారు. మండలంలోని చింతాడ, సీతయ్యపేట గ్రామాలలో శనివారం హౌసింగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా చింతాడలో ఇళ్ల నిర్మాణాలు, లేఅవుట్లను ఎంపీడీఓ అల్లు భాస్కరరావు, హౌసింగ్ ఏఈ దత్తి సింహాచలంలతో కలిసి పరిశీలించారు. నిర్మాణాలు చేపట్టిన వెంటనే బిల్లులు మంజూరవుతాయని చెప్పారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ పి. అప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

గొలుగువలసలో హౌసింగ్ డే..

తెర్లాం: గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ ఏఈ ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని గొలుగువలసలో హౌసింగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 1.80 లక్షలు మంజూరు చేస్తోందన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుడు గులివిందల శంకరరావు మాట్లాడుతూ, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సహకారంతో జగనన్న ఇళ్ల లేఅవుట్‌లో రోడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ గులివిందల చంద్రవదన, ఎంపీటీసీ సభ్యురాలు సాకేటి నాగమణి, వివిధ శాఖల అధికారులు, గృహనిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.



బాడంగి: వాడాడలో హౌసింగ్ డే నిర్వహిస్తున్న అధికారులు

వాడాడలో..

బాడంగి: మండంలోని వాడాడలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను జెడ్పీటీసీ సభ్యుడు పెద్దింటి రామారావు, తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సకాలంలో నిర్మాణ పనులు చేపడితే బిల్లులు వెంటనే మంజూరవుతాయని చెప్పారు. వాడాడలో మొత్తం 76 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 33 ఇళ్ల పనులు ప్రారంభమయ్యాయని, మిగిలిన లబ్ధిదారులు కూడా త్వరగా పనులు ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్, విద్యుత్‌శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు సత్యం, శ్రీనివాసరావు, ప్రవీణ్ కుమార్, ఏపీఎం భాగ్యలక్ష్మి, ఏపీఓ లక్ష్మీపతిరాజు, సర్పంచ్ పూడి సూర్యనారాయణ, గొట్టాపు రామారావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరానికి స్వాగత సందడి



అలజంగి పాఠశాలలో కొవ్వొత్తులతో 2022కు వీడ్కోలు, 2023కుస్వాగతం పలుకుతున్న చిన్నారులు



వెలగవలస అంగన్‌వాడీ కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



వెలగవలస అంగన్‌వాడీ కేంద్రంలో 2023కు స్వాగతం పలుకుతూ ముగ్గులు వేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

బొబ్బిలి రూరల్: మండలంలోని అలజంగి, పిరిడి, పెంట, నారాయణప్పవలస, తదితర గ్రామాలలో నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ, 2022కు వీడ్కోలు పలుకుతూ శనివారం పలు కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో కేక్‌లు కట్ చేసి, సంబరాలు జరిపారు. కొవ్వొత్తులు వెలిగించి చిన్నారులు సందడి చేయగా, పలు గ్రామాలలో రంగవల్లులు వేశారు.

భూముల రీ సర్వేతో మేలు

- తహసీల్దార్ డోల రాజేశ్వరరావు



లింగాపురంలో గ్రౌండ్ ట్రూథింగ్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ రాజేశ్వరరావు

తెర్లాం: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు – భూరక్ష పథకంలో భాగంగా గ్రామాల్లో చేపడుతున్న భూముల రీసర్వే ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తహసీల్దార్ డోల రాజేశ్వరరావు అన్నారు. మండలంలోని లింగాపురంలో భూముల రీసర్వేలో భాగంగా శనివారం గ్రౌండ్ ట్రూథింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభ ఏర్పాటు చేసి రైతులకు భూముల రీ సర్వేపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రౌండ్ ట్రూథింగ్‌ను పరిశీలించి రైతులతో మాట్లాడారు. గ్రౌండ్ ట్రూథింగ్ జరుగుతున్న సమయంలో రైతులు వారి పొలాల వద్ద ఉండి సరిహద్దులను సర్వేయర్లకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బూరాడ తవిటినాయుడు, మండల సర్వేయర్ వెంకటరమణ, వీఆర్‌ఓలు, సచివాలయ సర్వేయర్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆందోళనలు

- కలాసీ సంఘం



తహసీల్దార్ రాజారావుకు వినతిపత్రం అందిస్తున్న కలాసీ సంఘ ప్రతినిధులు

బొబ్బిలి రూరల్: కలాసీ సంఘం, వ్యాపారులు, మిల్లర్ల మధ్య 2020లో కుదిరిన కూలీరేట్ల ఒప్పందం గడువు ముగిశాక, తమ మధ్య జరగాల్సిన నూతన ఒప్పందం కుదరనందున జనవరి 1 నుంచి తాము ఆందోళనబాట పడుతున్నామని కలాసీ సంఘ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ మేరకు తహసీల్దార్ ఎస్.రాజారావును శనివారం కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలాసీ సంఘ ప్రతినిధులు డి.వర్మ, భోగాది అప్పలస్వామి, పిరిడి అప్పారావు, తదితరులు మాట్లాడుతూ, అధికారుల సమక్షంలో చర్చలు జరిగినా సఫలం కాలేదన్నారు. 50 శాతం కూలీరేట్లు పెంచాలని కోరగా వ్యాపారులు, మిల్లర్లు అంగీకరించకపోవడంతో ఆందోళన బాట పట్టాల్సి వస్తోందని చెప్పారు.

వరి చేను కుప్పలు దగ్ధం



ఉద్దవోలులో దగ్ధమైన వరిచేను కుప్పలు

తెర్లాం: మండలంలోని ఉద్దవోలు గ్రామానికి చెందిన కోటి గురువులుకు చెందిన ఎనిమిది వరి చేను కుప్పలను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. బాధిత రైతు శనివారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల తన ఎకరా 30సెంట్ల పొలంలో కోసిన వరిచేను ఎనిమిది కుప్పలుగా వేసి పొలంలోనే ఉంచానన్నారు. శుక్రవారం రాత్రి సమయంలో పొలంలో ఉన్న వరిచేను కుప్పలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దాదాపు 38 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వచ్చే ఎనిమిది వరిచేను కుప్పలు పూర్తిగా కాలిపోయాయన్నారు. తన పొలంలో ఉన్న వరిచేను కుప్పలు కాలిపోతున్నాయని శనివారం ఉదయం తెలియడంతో వెంటనే కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి చూసే సరికి వరిచేను కుప్పలన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయని చెప్పారు. ఇదే విషయాన్ని స్థానిక వీఆర్‌ఓ, వీఏఏ, తెర్లాం పోలీసులకు తెలియజేశాన న్నారు. విషయం తెలుసుకున్న వెంటనే తెర్లాం ఎస్‌ఐ ఆర్.రమేష్ సిబ్బందితో ఉద్దవోలు వెళ్లి దగ్ధమైన వరిచేను కుప్పలను పరిశీలించారు. గ్రామ సర్పంచ్ ప్రతినిధి విజయప్రసాద్, వీఆర్‌ఓ రవి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు సంఘటనా స్థలానికి వెళ్లి దగ్ధమైన వరి చేను కుప్పలను పరిశీలించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధిత రైతు ఫిర్యాదు చేశాడు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి

- మండల ప్రత్యేక అధికారి గోవిందరావు



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి గోవిందరావు

రామభద్రపురం: ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి, మండల ప్రత్యేక అధికారి ఎస్. గోవిందరావు అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశపు మందిరంలో ఎంపీడీఓ రమామణి, తహసీల్దార్ పి. గణపతిరావుతో కలిసి మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే మండలం అభివృద్ధి చెందుతుందన్నారు.

8 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



రేగిడి: అంబకండి గ్రామంలో ధాన్యం బస్తాలతో ఏఓ మురళీకృష్ణ



సంతకవిటి: ధాన్యం కొనుగోళ్లపై ఆరాతీస్తున్న ఏఓ నవీన్

సంతకవిటి: మండలంలోని అన్ని ఆర్‌బీకేల ద్వారా ఇప్పటివరకు మొత్తం 8 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని ఏఓ పైల నవీన్ తెలిపారు. శనివారం మండలంలోని జీఎస్ పురం, వాల్తేరు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను పరిశీలించిన ఆయన ధాన్యం కొనుగోలుపై సిబ్బందిని ఆరా తీశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా 26 శాతం మేర కొనుగోళ్లు పూర్తి చేశామన్నారు.

రేగిడిలో 6 వేల మెట్రిక్ టన్నులు..

రేగిడి: మండలంలోని అన్ని గ్రామ రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు మొత్తం 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తున్నామని ఏఓ జి.మురళీకృష్ణ శనివారం తెలిపారు. శనివారం మండలంలోని అంబకండి, బూరాడ, సోమరాజుపేట గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లను పరిశీలించిన ఆయన రైతులు ఆందోళన చెందాల్సిన పనేం లేదని, ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ ఏడాది మొత్తం 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా, ఇంత వరకు 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని ఆయన పేర్కొన్నారు.